# శంఖారావంతో గులాబీ జోష్

■ బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం ■ కళాకారుల ఆటపాటలతో ఊపందుకున్న ప్రచారం



శుక్రవారం తాండూరులో బీఆర్ఎస్‌లో చేరిన వీరారెడ్డిపల్లి సర్పంచ్, యువకులు

తాండూరు, అక్టోబర్ 20: తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నాడు. కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు, సభలు నిర్వహిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాడు. స్థానికంగానే ఉంటూ పల్లె, పట్టణం అనే తేడా లేకుండా రాత్రీ, పగలు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గడప గడపకూ వెళ్తూ ఓటర్లతో మమేకమవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా తాండూరు నియోజకవర్గంలో బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, తాండూరుతో పాటు తాండూరు పట్టణంకు ఎన్నికల శంఖారావం అనే పేరుతో ఒక్కోరోజు ఒక్కోచోట భారీ సభలను నిర్వహించారు. ప్రతి సభకు పదివేలకు పైగా కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి బీఆర్ఎస్‌కు మద్దతు పలికారు. కళాకారుల ఆటపాటలు, కార్యకర్తల ఉల్లాసం, మహిళల నృత్యాలతో పాటు గులాబీ శ్రేణుల నినాదాలు, ప్రజా ప్రతినిధుల మాటలతో సాగిన సభలతో ప్రతిపక్ష పార్టీల్లో గుబులు మొదలైంది. ఊహించినదాని కంటే ఎక్కువ శంఖారావం సభలు విజయవంతం కావడంతో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల్లో నూతనోత్సాహం కనిపిస్తున్నది. దీంతో నియోజకవర్గంలో పర్యటిస్తున్న బీఆర్ఎస్ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బ్యాండు, డప్పులతో స్వాగతం పలుకుతూ 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని హామి ఇస్తున్నారు.

**భవితకు భరోసాగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో...**

సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణ భవితకు భరోసాను ఇస్తున్నది. గత పథకాలను కొనసాగిస్తూనే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అద్భుతమైన నూతన పథకాలను అమలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ప్రజలందరూ బీఆర్ఎస్‌కు జై కొడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల చొప్పున బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్నబియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు నూతన పథకాలను ప్రవేశపెడుతామని చెప్పడంతో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ముఖ్యంగా తాండూరు నియోజక వర్గంలో గడిచిన తొమ్మిదిన్నర సంవత్స రాల్లో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు నియోజకవర్గంలో రూ. 1672.49 కోట్ల అభివృద్ధి పనులు చేయడంతో పాటు రూ.1648.12 కోట్ల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంతో ప్రజలు 'కారు' గుర్తుకు ఓటు వేసి రోహిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామంటున్నారు.



తాండూరులో జరిగిన శంఖారావం సభలో పాల్గొన్న మహిళలు (ఫైల్)

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

**పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**



చిట్యాల్ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులకు కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, అక్టోబర్ 20: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పరిగి మండలం చిట్యాల్ ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యుడు ఎం.చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు ఎన్.సురేశ్, ఆర్.యాదయ్య, ఆర్.రవి, జి.ప్రభుతోపాటు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు, గోవిందాపూర్‌కు చెందిన 110 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పని చేసిందన్నారు. సీఎం కేసీఆర్ వల్లే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని ప్రజలంతా ముక్తకంఠంతో అభిప్రాయపడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలు బెంబేలెత్తుతున్నాయని పేర్కొన్నారు. చెప్పింది చేసే సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు నిలుస్తున్నారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని, పరిగిలోనూ బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం అరవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## తనిఖీలో రూ.15.50 లక్షలు స్వాధీనం

ధారూరు, అక్టోబర్ 20: వాహనాల తనిఖీలో రూ.15.50 లక్షలు స్వాధీనం చేసు కొని డబ్బును సీజ్ చేశా మని ధారూరు సీఐ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ధారూరు మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుం డగా ఓ వాహనంలో రూ, 15.50 లక్షలు లభించాయని, ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో లక్షలు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
KIDNEY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707
WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనురాధ

పెద్దేముల్, అక్టోబర్ 20: ప్రజా సమస్యలను పరిష్కరించడానికి మండల, గ్రామస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఎంపీపీ అనురాధ, జడ్పీటీసీ ధారాసింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విద్యా, వైద్యం ప్రతి పేద కుటుంబానికీ అందాలని, ఆ దిశగా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మధులతా శ్రీనివాస్ చారి, ఎంపీడీవో లక్ష్మప్ప, మండల సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ధన్‌సింగ్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజూ రెడ్డి, వివిధశాఖ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుపై విచారించిన డీఎల్పీవో శంకర్ నాయక్

పెద్దేముల్, అక్టోబర్ 20 : మండల కేంద్రంలో ఓ ఇంటి నిర్మాణాన్ని ఆపాలని వచ్చిన ఫిర్యాదుపై తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్ శుక్రవారం మండల ఇన్‌చార్జి ఎంపీవో రమేశ్ కుమార్‌తో కలిసి విచారించారు. ఈ నెల ఏడో తేదీన మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఓ ఇంటి నిర్మాణాన్ని ఆపా లని గ్రామానికి చెందిన ఓ మహిళ స్థానిక పంచాయతీ కార్యదర్శికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఇంటి నిర్మాణం చేపడుతున్న స్థలాన్ని గమనించి వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పూర్తి స్థాయి విచారణను నివేదికను తయారు జిల్లా పంచాయతీ అధికారికి సమర్పిస్తామని అప్పటివరకు నిర్మాణాన్ని ఆపేయాలని కోరారు. అన్ని రకాల అనుమతులు గ్రామ పంచాయతీ నుంచి పొందిన తరువాతనే ఇంటి నిర్మాణం చేసుకోవాలని వారికి డీఎల్పీవో సూచించారు.

## ఆహార ఉత్పత్తుల ద్వారా జీవనోపాధి పొందాలి

కులకచర్ల, అక్టోబర్ 20 : ఆహార పదార్థాల ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాల సభ్యులు అదనపు ఆదాయాన్ని పొందాలని జిల్లా అడిషనల్ డీఆర్డీవో నర్సింహులు అన్నా రు. శుక్రవారం కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో మహిళా సంఘాల ద్వారా పీఎమ్‌ఎఫ్‌ఎంఈ ద్వారా గానుగ నూనె కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా పీఎమ్‌ఎఫ్‌ఎంఈ స్కీం ద్వారా ఆహార పదార్థాలు ఉత్పత్తి చేసి అదనపు ఆదాయాన్ని పొందాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు సెర్ప్ ద్వారా వివిధ ఆధాయాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు రామ్మూర్తి, వీరయ్య, శ్రీనివాస్, ఏపీఎం శోభ, సర్పంచ్ చిల్ల అంజి లమ్మ, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.



నూనెగానుగ మిల్లును ప్రారంభిస్తున్న అడిషన్ పీడీ నర్సింహులు

## ప్రచారంలో దూసుకు పోతున్న కారు

వికారాబాద్, అక్టోబర్ 20 : జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కౌన్సిలర్ లంక పుష్పలతారెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని గంగారం, అనంతగిరిపల్లి, మండల పరిధిలోని పీలారం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఇందులో భాగంగా గడప గడపకూ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీతోనేను కార్యక్రమం చేపట్టి వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వారు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఇలాంటి పథకాలు ఎందుకు చేయలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో చాలా బాగుందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధిని చూడాలంటే బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రవళి, అనిత, పావని, గోపాల్, అనంత్‌రెడ్డి, సురేశ్, కృష్ణ, రాజ్యలక్ష్మి, నవీన్ కుమాన్, కిరణ్‌పటేల్, రామస్వామి, రాములు, పార్టీ మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, నాయకులు విజయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, రమణ, భరత్, శకీల్, మల్లేశం, నర్సింహులు, సుభాశ్, దత్తు, మల్లయ్య, రాకేశ్‌హిరేకర్ తదితరులు ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962